# Blood Donation Camp Organized at Dravidian University on 11th December 2019

## రక్తదానం పవిత్ర యజ్ఞం

## - ఆచార్య జి లోకనాథ రెడ్డి

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (NSS), పి ఇ ఎస్ మెడికల్ కళాశాల కుప్పం, సంయుక్త ఆధ్వర్యంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఆరోగ్య కేంద్రంలో (హెల్త్ సెంటర్) రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ చిన్న రెడ్డయ్య అధ్యక్షత వహించగా విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య జి లోకనాథ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సమాజ సేవ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానం కాబట్టి ఇది పవిత్ర యజ్ఞం అని అన్నారు. త్వరలో కంగుంది ప్రాంతంలోని ముప్పై రెండు గ్రామాల్లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య టి అనురాధ మాట్లాడుతూ రక్తం దానం చేసిన వారికి క్యాన్సర్ వంటి వ్యాధులు రావని అందువల్ల విద్యార్థులు కూడా అందరికీ ఈ విషయంలో అవగాహన కల్పించాలని తెలిపారు. పి ఇ ఎస్ మెడికల్ కళాశాల సూపరిండెంట్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ద్రావిడ విశ్వవిద్యాలయం చేపడుతున్న అన్ని కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. గుడిపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే రక్త దానం చేసే విషయంలో విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు.

జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ ప్రియ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కోఆర్డినేటర్ ఇస్మాయిల్ విద్యార్థులతోపాటు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్సిసి (NCC) కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ శ్రీకుమార్ క్యాడెట్లతో కలిసి పాల్గొన్నారు. పి ఇ ఎస్ మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డాక్టర్ రేష్మ, ద్రావిడ విశ్వవిద్యాలయం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ గోపాల్, డాక్టర్ కేశవమూర్తి, డాక్టర్ పళని, విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.




DRAVIDIAN UNIVERSITY
NATIONAL SERVICE SCHEME (NSS)
COLLABORATION WITH PES MEDICAL COLLEGE
GIVE
SAVE
LIFE
BLOOD DONATION CAMP
CHIEF GUEST
Prof.G.LOKANATHA REDDY
SPECIAL GUEST
Shri.M.R.KRISHNA MOHAN
GUEST OF HONOUR
Prof.T.ANURADHA


Female Observation Room

